# సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగం

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

కేతేపల్లి మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ప్రచారం

కేతేపల్లి, అక్టోబర్ 30 : సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలకు స్వర్ణయుగమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ తెలిపారు. మండలంలోని గుడివాడ, కాసనగోడు, బొప్పారం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆసరా పెన్షన్‌లతో నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. కల్యాణలక్ష్మితో ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సాయం అందజేసారని పేర్కొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా రూపొందించారన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనపడే కాంగ్రెస్ నాయకులు ఏండ్ల తరబడి అభివృద్ధిని గాలికి వదిలారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని పేర్కొన్నారు. మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్యకు భారీ మెజార్టీని తీసుకురావాలని ఆయన కోరారు.


కేతేపల్లి : గుడివాడలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, పక్కన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, డాక్టర్ చెరుకు సుధాకర్

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే చిరుమర్తి

ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాల్లో కాలినడకన తిరుగుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కారుగుర్తుకు ఓటువేయమని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని చేపట్టడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై భారీ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్, పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, సర్పంచులు కట్ట శ్రవణ్‌కుమార్, చల్ల పూలమ్మాకృష్ణారెడ్డి, కర్ర ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణ కథ మొదటికే..

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణ కథ మొదటికొస్తదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దుయ్యబట్టారు. నకిరేకల్ మండలంలోని వల్లభాపురం, నడిగూడెం, ఓగోడు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్డు షోలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలని కోరారు. ఎన్నికల్లో చెప్పింది చెప్పినట్లు చేసే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రౌడీయిజం, అరాచకాలు, పోలీస్ స్టేషన్లలో పంచాయితీలు తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమాలలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్ గౌడ్, వైస్ ఎంపీపీ గొర్ల సరితావీరయ్య, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల సోమన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, నడిగూడెం, ఓగోడు సర్పంచులు మాద నాగరాజు, అబ్బగోని విజయలక్ష్మీశ్రీనివాస్, నాయకులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, సోమ యాదగిరి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, వెంకన్న, సైదులు, పాల్గొన్నారు.


రామన్నపేట : బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన బడుగుల లింగయ్య యాదవ్

### కాంగ్రెస్, బీజేపీ నుంచి 100 మంది బీఆర్ఎస్‌లో చేరిక

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని 1,2,3 వార్డుల్లో 100 మంది యువకులు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎంపీ, ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఏర్పుల హరికృష్ణ, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ కోపల్లి భిక్షంరెడ్డి, జాల వెంకన్న, బీజేపీ ఓబీసీ టౌన్ కన్వీనర్ ఏశబోయిన పాండు, ఏశబోయిన సైదులు, ఎఫ్‌సీఐ గోదాం కార్మిక నాయకులు జాల ప్రవీణ్, జాల జైపాల్, భూపతి సాయి, వినయ్, ఏశబోయిన లింగస్వామి, దుర్గం బన్నీ, జక్కల గణేశ్, ఏర్పుల దిలీప్‌కుమార్, తండు రమేశ్, దేవులపల్లి వెంకన్న, మేడిపల్లి సాయి, ఎస్కే ఫయాజ్, జహంగీర్, పొట్టబత్తుల సాయి, పవన్‌కళ్యాణ్, దైద రామకృష్ణ, వీరేందర్‌రెడ్డి, చిట్టిపోలు శ్రీకాంత్, వనం నరేశ్, రాపోలు ప్రకాశ్, వజ్జ వీరయ్య, హరీశ్ ఉన్నారు.

### రామన్నపేట నుంచి 80 మంది కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : మండలంలోని నీర్నెంముల, లక్ష్మాపురం గ్రామానికి చెందిన 80 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్కట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తర్పూనూరి సత్తయ్య, గంగయ్య, శివ, మత్స్యగిరి, ఉదయ్, బద్దం మత్స్యగిరి, కొమ్ము నవీన్, సుర్వి యాదయ్య, శంకరయ్య, వెంకటయ్య, స్వామి, మల్లయ్య, కాటం, నవీన్, రాములు, భిక్షం, కిష్టయ్య, మహేశ్, నరేశ్, మత్స్యగిరి, మధు, తమాస్, లక్ష్మయ్య ఉన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం,సర్పంచ్ ఉప్పు ప్రకాష్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేశ్, ఉపసర్పంచ్ మహేశ్, పులిపలకుల వీరస్వామి, బత్తుల వెంకటేశం, జోగుల సత్యనారాయణ, మారోజు అనంతచారి, నీలానర్సింహ, బద్దం గోపాల్, చిత్ర కంటి స్వామి, నాగరాజు, మత్స్యగిరి, కొమ్ము నర్సింహ పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## ఆత్మీయ సమ్మేళనం

కట్టంగూర్, అక్టోబర్ 30 : కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో 1980–81 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 43ఏళ్ల తరువాత బాల్య మిత్రులందరూ ఒకే చోట కలవడంతో చెప్పలేని ఆనందంతో గడిపారు. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దశరథరెడ్డి, అంజిరెడ్డి, వీరయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణలను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొన్నె శంకర్‌గౌడ్, బెల్లి నర్సింహ, మధుసూదన్‌రెడ్డి, పాదూరి శిశుపాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, జి. శ్రీనివాసులు, వెంకటేశం, మారయ్య, యాదగిరి, సంజీవరెడ్డి, చంద్రకళ, పూలమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.


పామనుగుండ్లలో ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ బలరాములు, సర్పంచ్ సైదిరెడ్డి, నాయకులు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- జడ్పీటీసీ తరాల బలరాములు

కట్టంగూర్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్‌తోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని జడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. మండలంలోని పామనుగుండ్ల గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఉప సర్పంచ్ చెరుకు నర్సింహ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ కట్ట జానకీరెడ్డి, నాయకులు కనుకుల జాన్‌రెడ్డి, గోపగోని హరిబాబు, రాంరెడ్డి, కనుకుల భాస్కర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, బండారు గోపాల్, అంజయ్య పాల్గొన్నారు.

## శబరిమలలో భక్తులకు మౌలిక వసతుల కల్పన

నార్కట్‌పల్లి అక్టోబర్ 30 : శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పనకు కేరళ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొందని అదనపు కార్యదర్శి తెలిపినట్లు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెందోట సోము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

- నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్

నకిరేకల్, అక్టోబర్ 30 : నకిరేకల్ నియోజకవర్గం, పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మె ల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరారు. నకిరేకల్ పట్టణంలోని 20వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలు, పదేళ్లలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నకిరేకల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే చిరుమర్తిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు, దళిత బంధు కోఆర్డినేటర్ దైద పరమేశ్, నాయకులు అమీర్‌పాషా పాల్గొన్నారు.


నకిరేకల్ 20వ వార్డులో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

- ఇప్పటి వరకు రూ.7.50కోట్ల నగదు స్వాధీనం
- సూర్యాపేట, పల్నాడు జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమీక్ష

మఠంపల్లి, అక్టోబర్ 30 : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సవ్యంగా జరిగేలా అంతర్రాష్ట్ర జిల్లాలు సూర్యాపేట, పల్నాడు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు వెంకట్రావ్, శివశంకర్, ఎస్పీలు రాహుల్ హెగ్డే, రవిశంకర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ గెస్ట్‌హౌస్‌లో ఇరు రాష్ట్రాల బోర్డర్ జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్, ఇన్‌కం ట్యాక్స్ అధికారులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో రూ.7.50కోట్ల నగదు, బంగారంతో పాటు బెల్లం, లిక్కర్ వంటివి సీజ్ చేసినట్లు తెలిపారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలో 5, పల్నాడులో 5, ఎన్‌టీఆర్ జిల్లాల పరిధిలో 5చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామన్నారు. ఇరు రాష్ట్రాల్లో సంబంధాలు ఉన్న వ్యక్తులు బ్యాంకు లావాదేవీలపై నిఘా పెడతామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, జీఎస్టీ, ఎస్‌జీటీ టీములు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం కలిగించే అక్రమ మద్యం, డబ్బు, బంగారం, ఇతర వాటిని వెంటనే సీజ్ చేస్తారన్నారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సతీశ్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, అడీషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఇరురాష్ట్రాల డీఎస్పీలు, సీఐలు, ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్